క్లుప్తంగా

తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరం



గంపలగూడెం: పుట్టిన బిడ్డనుంచి ఆరునెలలు వచ్చే వరకు తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరం అని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మునిలక్ష్మి తెలిపారు. గంపలగూడెంలో 63వ అంగన్‌వాడీ కేంద్రంలో పౌష్టికాహార మాసోత్సవం చివరిరోజు శనివారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ముఖ్యంగా రక్తహీనతకు గురికాకుండా గర్భిణులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా చిన్నారులు, కిషోర్‌బాలికలు తీసుకోవాల్సిన పౌష్టికాహారం గురించి వివరించారు. సిబ్బంది, గర్భిణులు, బాలింతలతో పౌష్టికాహారంపై ప్రతిజ్ఞ చేయించారు. అంగన్‌వాడీ కార్యకర్తలు బుజ్జి, ధనలక్ష్మి, స్రవంతి, నాగమణి, జ్యోతి పాల్గొన్నారు.

రైతు సంక్షేమం కోసం కృషి



జి.కొండూరు: రైతుల సంక్షేమం కోసం ఏర్పాటైన సహకార బ్యాంకులు ప్రైవేటు బ్యాంకులకు దీటుగా అన్ని సేవలను అందిస్తున్నాయని కవులూరు పీఏసీఎస్ చైర్మన్ గొట్టిముక్కల ఓంకార్‌బాబు అన్నారు. కవులూరు పీఏసీఎస్ బ్యాంకులో సర్వసభ్య సమావేశాన్ని చైర్మన్ ఓంకార్‌బాబు అధ్యక్షతన శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సహకార బ్యాంకు నుంచి అందిస్తున్న రుణాలు, ఎరువులు, లాకర్లు, వ్యవసాయ పనిముట్లు, ధాన్యం కొనుగోలు తదితర అంశాలను సభ్యులతో చర్చించారు.

సీతారాముల కల్యాణం



తిరువూరు: స్థానిక శ్రీకోదండ రామాలయంలో శుక్రవారం రాత్రి సీతారామకల్యాణం నిర్వహించారు. ఈ నెల 21 నుంచి 29వరకు నోరి నారాయణమూర్తి సంపూర్ణ రామాయణ ప్రవచన కార్యక్రమం పూర్తయిన సందర్భంగా ఆలయ అర్చకులు ఈ కల్యాణోత్సవం జరిపారు.

గణపతికి బంతిపూలతో అలంకారం



మైలవరం: మైలవరం కోట వెనుక రామాలయం వద్ద వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసిన గణపతిని శనివారం బంతిపూలతో మహిళలు, భక్తులు అలంకరించారు. 112 కిలోలు బంతి పూలు అలంకారానికి వినియోగించినట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా భక్తులకు తీర్థప్రసాద్‌లు అందజేశారు.

వృద్ధురాలికి నిత్యావసర వస్తువుల పంపిణీ



మైలవరం: అనారోగ్యంతో బాధపడుతున్న వృద్ధురాలికి మదర్ థెరీసా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిత్యావసర వస్తువులను శనివారం అందజేశారు. ట్రస్టు అధ్యక్షురాలు కోయ సుధ మాట్లాడుతూ రామచంద్రాపురం గ్రామానికి చెందిన వృద్ధురాలు సావిత్రి ఇటీవల శస్త్ర చికిత్స చేయించుకుని అనారోగ్యంతో బాధపడుతున్నట్లు తెలిసిందన్నారు. విషయం తెలిసిన వెంటనే మూడు నెలలకు సరిపడా బియ్యం, నిత్యావసర వస్తువులను వృద్ధురాలికి అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ట్రస్ట్ కోశాధికారి డి.విజయలక్ష్మి, డి.మాధవి, కె.కవిత, కె.నాగమణి పాల్గొన్నారు.

పేదలకూ కార్పొరేట్ స్థాయి వైద్యసేవలు

ఎమ్మెల్యే రక్షణనిధి

తిరువూరు: పేదలందరికీ కార్పొరేట్ స్థాయి వైద్యసేవలందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పలు కార్యక్రమాలు చేపడుతోందని తిరువూరు ఎమ్మెల్యే కే రక్షణ నిధి అన్నారు. తిరువూరు మండలం కాకర్లలో జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంప్‌ను శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద రోగులు పట్టణాల్లోని ఆస్పత్రులకు వెళ్లి వైద్యసేవలు పొందే అవసరం లేకుండా వైద్యులే గ్రామాలకు వచ్చి ప్రత్యేక సేవలందిస్తున్నారని పేర్కొన్నారు. ఆరోగ్యశ్రీ ద్వారా ఉచిత వైద్యం అందిస్తున్న ప్రభుత్వం రోగుల ఇళ్లకు వెళ్లి వారి బాగోగులు తెలుసుకుని సత్వర సేవలందించేందుకు ఆరోగ్య సురక్ష ప్రవేశపెట్టిందన్నారు. అనంతరం జగనన్న ఆరోగ్య సురక్ష కార్డులను పంపిణీ చేశారు. తిరువూరు ఎంపీపీ గద్దల భారతి, జెడ్పీటీసీ సభ్యుడు రామచంద్రారెడ్డి, లక్ష్మీపురం పీఏసీఎస్ చైర్‌పర్సన్ తాళ్లూరి నవీన్‌కుమార్, కాకర్ల సర్పంచ్ రాధారుక్మిణి, ఎంపీటీసీ సభ్యురాలు బేబీ, ఏఎంసీ చైర్మన్ శీలం నాగనర్సిరెడ్డి పాల్గొన్నారు.

ప్రజారోగ్యానికి రక్ష జగనన్న ఆరోగ్య సురక్ష

రెడ్డిగూడెం: ప్రజారోగ్యానికి రక్ష జగనన్న ఆరోగ్య రక్ష అని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ అన్నారు. మండలంలోని కూనపరాజుపర్వ జగనన్న ఆరోగ్య సురక్ష కింద మెడికల్ క్యాంప్‌ను ఆయన శనివారం ప్రారంభించారు. అనంతరం ఆరోగ్య సురక్ష కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు విజయభాస్కర రెడ్డి, కూనపరాజుపర్వ సర్పంచ్ వెంకటేశ్వరరావు, ఉప సర్పంచ్ రవిబాబు, మాజీ సర్పంచ్ బాబురావు, డాక్టర్ సతీష్, ఎంపీడీఓ విష్ణుప్రసాద్ పాల్గొన్నారు.

పేదలకు అండగా..

ఏ.కొండూరు: పేదలకు కార్పొరేట్ స్థాయిలో మెరుగైన వైద్యం అందిస్తున్నామని స్థానిక ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణనిధి పేర్కొన్నారు. మండలంలోని కొత్త రేపూడి గ్రామ సచివాలయంలో శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ వజ్రాల సత్యవేణి, ఎంపీటీసీ సభ్యురాలు ఆదిలక్ష్మి, వైఎస్సార్ సీపీ నాయకులు వజ్రాల బ్రహ్మానందరెడ్డి, బత్తుల వెంకయ్య, ఎంపీపీ కాలసాని నాగలక్ష్మి, జెడ్పీటీసీ భూక్య గనియా, మండల యూత్ అధ్యక్షుడు చెన్నారావు, ఎంపీటీసీ సభ్యుడు పుల్లారావు, పీఏసీఎస్ చైర్మన్ టి. వెంకటేశ్వరరెడ్డి, వైద్యులు వి.స్వాతి, పవన్, తేజ, భాను మనోజ్, తహసీల్దార్ చాట్ల వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ రవికాంత్ పాల్గొన్నారు.



తిరువూరు మండలం కాకర్లలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్డులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రక్షణనిధి

ప్రజల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యం

నూజివీడు: ప్రజల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారని ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు అన్నారు. మండలంలోని అన్నవరంలో శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రారంభం సందర్భంగా నిర్వహించిన వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రతాప్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడేవారిని గుర్తించి వారికి మెరుగైన చికిత్సను అందించడమే ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. ఈ శిబిరాల్లో 14రకాల పరీక్షలు నిర్వహిస్తున్నారన్నారు. చాట్రాయి మండలం చనుబండలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేశామని, నూజివీడులో రెండు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేసి, రూ.1.60కోట్లతో రెండు శాశ్వత భవనాలను నిర్మిస్తున్నామన్నారు. చనుబండ పీహెచ్‌సీకి నూతన భవన నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.4.30కోట్లను మంజూరు చేసిందన్నారు. నూజివీడులోని ఏరియా ఆస్పత్రిలో రూ.21.25 కోట్లతో నూతన భవనాన్ని నిర్మిస్తోందని, ఇది పూర్తయితే ప్రస్తుతం ఉన్న 100 పడకల స్థాయిని 300 పడకల వరకు పెంచే అవకాశముందన్నారు. వైద్య శిబిరంలో జనరల్ ఫిజీషియన్, గైనికాలజిస్టు, నేత్ర వైద్యులు, ఎండీ జనరల్ వైద్యులు పాల్గొని ప్రజలను పరీక్షించి మందులను ఉచితంగా అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్రీలక్ష్మి, ఎంపీపీ శిరీష, జెడ్పీ వైస్ చైర్మన్ కృష్ణంరాజు, మండల ప్రత్యేకాధికారి రామ్మోహన్‌రావు, డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ దయాల ఆశ, ఎంపీడీఓ వీపీ విజయ్‌కుమార్, సీఐ పీ బాలసురేష్‌బాబు, పీహెచ్‌సీ డాక్టర్ శ్రీనివాస్, వైద్యులు అనూష, ప్రియాంక, ఆర్ వినీత్‌సాయి పాల్గొన్నారు.



నూజివీడు మండలం అన్నవరంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు

నాణ్యమైన వైద్యం అందించడమే లక్ష్యం

నర్సాపురం(విస్సన్నపేట): ప్రజలకు నాణ్యమైన వైద్యం ఉచితంగా అందించడమే లక్ష్యంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ పిల్లి మెర్సీవనజాక్షి అన్నారు. మండలంలోని నర్సాపురం గ్రామ సచివాలయం-1 పరిధిలో జిల్లా పరిషత్ హైస్కూల్లో శనివారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఎంపీపీ ప్రారంభించారు. డిప్యూటీ డీఎంహెచ్ఓ ఇందుమతి, ఎంపీడీఓ ఎస్ వెంకట్రామణ, తహసీల్దార్ చంద్రశేఖర్, వైద్యులు శ్రీనివాస్, స్వాతి పాల్గొన్నారు.

చాట్రాయిలో..

చాట్రాయి: ప్రజల ఆరోగ్యం కోసం వైద్య రంగానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధిక ప్రాధాన్యం ఇస్తున్నారని ఏపీ కో ఆపరేటివ్ యూనియన్ రాష్ట్ర చైర్మన్ దేశిరెడ్డి రాఘవరెడ్డి స్పష్టం చేశారు. శనివారం మండలంలోని బూరుగుగూడెంలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ దేశిరెడ్డి హైమావతి, ఎంపీపీ నిర్మల, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు మిద్దె బాలకృష్ణ పాల్గొన్నారు.

ముసునూరులో..

ముసునూరు: ప్రతి ఒక్కరికీ ఆరోగ్యాన్ని అందించడమే జగనన్న ఆరోగ్య సురక్ష లక్ష్యం, ప్రజారోగ్యానికి రక్ష జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం అని నూజివీడు ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు పేర్కొన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష మండల ప్రత్యేకాధికారి, నూజివీడు ఇన్‌చార్జి సబ్ కలెక్టర్ జీవీవీ సత్యనారాయణ ఆధ్వర్యంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ డి.ఆశ అధ్యక్షతన శనివారం వేల్పుచర్ల హైస్కూల్లో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమ గ్రామ వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు కరీముల్లా, కిరణ్‌కుమార్, ప్రతాప్, అవినాష్, ప్రత్యేక వైద్య నిపుణులు బి.అనూష, స్వప్న సింధు 484 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి, ఏడుగురిని మెరుగైన వైద్యం కోసం నూజివీడు, విజయవాడకు రిఫర్ చేశారు. ప్రసూతి వైద్య నిపుణులు బి.అనూష, స్వప్న సింధు 18 మంది గర్భిణులకు, ఎనిమిది మంది బాలింతలకు వైద్య పరీక్షలు చేశారు. ఎమ్మెల్యే చేతుల మీదుగా ఐదుగురికి కళ్లజోళ్లు అందజేశారు. ఎంపీపీ ఆర్.కృష్ణకుమారి, వైస్ ఎంపీపీలు రాజానాయన, గంగాధర్, ఎంపీటీసీ సభ్యుడు జి.సుబ్బారావు, సర్పంచ్ మోహనరావు, వైస్ సర్పంచ్ పి.శ్రీనివాసరావు, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు నాగవల్లేశ్వరరా వు, ఎంపీడీఓ జి.రాణి, తహసీల్దార్ సుధ పాల్గొన్నారు.



ఆర్లపాడులో రోగులను పరీక్షిస్తున్న వైద్యులు

ఆర్లపాడులో..

ఆర్లపాడు(గంపలగూడెం): ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం 'జగనన్న ఆరోగ్య సురక్ష' కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఎంపీడీఓ వై.పిచ్చిరెడ్డి తెలిపారు. గంపలగూడెం మండలం ఆర్లపాడులో ప్రత్యేక క్యాంపును ఆయన శనివారం ప్రారంభించారు. ఊటుకూరు, గంపలగూడెం పీహెచ్‌సీల వైద్యులు సురేష్, శశిప్రియ, కె.సురేష్, చిన్నపిల్లల వైద్యులు సురేష్, ఆప్తమాలజిస్ట్ శ్రీనివాసరావు, గైనకాలజిస్టు మధుకీర్తి రోగులను పరీక్షించారు. తహసీల్దార్ బాలకృష్ణారెడ్డి, సర్పంచ్ కూరాకుల త్రివేణి, ఎంపీటీసీ సభ్యురాలు మరియమ్మ పాల్గొన్నారు.

గుంటుపల్లిలో..

గుంటుపల్లి(ఇబ్రహీంపట్నం): జగనన్న ఆరోగ్య సురక్షతో ప్రతి ఒక్కరికీ ఆరోగ్యం చేకూరుతుందని ఆ పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ నవీన్ అన్నారు. గుంటుపల్లి సచివాలయం వద్ద జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం శనివారం జరిగింది. సర్పంచ్ భుక్యా కవిత, ఉపసర్పంచ్ చాట్రగడ్డ మేరీ, పీహెచ్‌సీ డాక్టర్లు, శ్రీనివాస్, మసూద్, హర్షిణి, ప్రియాంక, ఈఓపీఆర్డీ మనోజ్, సీహెచ్ఓ నారాయణ, పంచాయతీ కార్యదర్శి మునేశ్వరరావు పాల్గొన్నారు.



వైద్య శిబిరాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణనిధి



బూరుగుగూడెంలో వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న దేశిరెడ్డి



ముసునూరు మండలం వేల్పుచర్లలో జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రతాప్‌అప్పారావు



నర్సాపురంలో మాట్లాడుతున్న ఎంపీపీ మెర్సీ వనజాక్షి

గణనాథుడిని దర్శించుకున్న ఎమ్మెల్యే వసంత



పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే వసంత

రెడ్డిగూడెం: రెడ్డిగూడెం మండలం రాఘవాపురంలో ఏర్పాటు చేసిన గణనాథుడిని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ శనివారం దర్శించుకున్నారు. ఎమ్మెల్యేతోపాటు జెడ్పీటీసీ సభ్యుడు విజయభాస్కరరెడ్డి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు తిరుపతిరావు, సచివాలయం మండల కన్వీనర్ భరత్‌కుమార్‌రెడ్డి, రెడ్డిగూడెం వ్యవసాయసలహా మండలి కమిటీ చైర్మన్ వెంకటేశ్వరరెడ్డి, సొసైటీ అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి, సర్పంచ్ రాణి ఉన్నారు.

వెల్వడం(మైలవరం): ప్రజలు భక్తిప్రపత్తులు, ఐకమత్యంతో మెలగాలని ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ తెలిపారు. మైలవరం మండలం వెల్వడంలో వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసిన గణపతిని శనివారం దర్శించుకుని పూజలు నిర్వహించారు.

రూ.3.23 కోట్ల పింఛన్ నగదు విడుదల

గంపలగూడెం: అక్టోబర్‌కు సంబంధించి మండలంలో 21 గ్రామ సచివాలయాల పరిధిలో పంపిణీ చేసేందుకు అవసరమైన రూ.3,23,89,250 రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసినట్లు ఎంపీడీఓ వై పిచ్చిరెడ్డి శనివారం తెలిపారు. మండలంలో వివిధ సామాజిక పింఛన్లు తీసుకొనేవారు 11,728 మంది ఉన్నారని పేర్కొన్నారు. లబ్ధిదారులకు ఆదివారం తెల్లవారుజామునుంచి పంపిణీ చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు.

పెనుగంచిప్రోలుకు ప్రత్యేక బస్సుసర్వీసు

తిరువూరు: ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన పెనుగంచిప్రోలుకు తిరువూరు నుంచి ప్రతి ఆదివారం ప్రత్యేక బస్సు సర్వీసు నడుపుతున్నట్లు ఆర్టీసీ డిపో మేనేజరు వేణు తెలిపారు. తిరువూరులో ఆదివారం ఉదయం 6.30కు, మధ్యాహ్నం 1.45 గంటలకు ఈ బస్సు బయలుదేరుతుందని, పెనుగంచిప్రోలులో తిరిగి మధ్యాహ్నం 1.30 గంటలకు, సాయంత్రం 4.45 గంటలకు బయల్దేరి తిరువూరు వస్తుందని పేర్కొన్నారు. గంపలగూడెం, మధిర మీదుగా ఈ బస్సుసర్వీసు నడుస్తుందని పేర్కొన్నారు.

నేడు స్వచ్ఛతాహి సేవా కార్యక్రమం

గంపలగూడెం: ప్రభుత్వ ఆదేశానుసారం గంపలగూడెం మండలంలోని 24 గ్రామ పంచాయతీల్లో ఆదివారం స్వచ్ఛతాహి సేవా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ పిచ్చిరెడ్డి తెలిపారు. గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహణ, డ్రెయినేజీలు, వీధులు శుభ్రపరచుట తదితర కార్యక్రమాలు చేపట్టడం జరుతుందని పేర్కొన్నారు.

పూర్వ విద్యార్థుల కమిటీ ప్రెసిడెంట్‌గా రాజు

మైలవరం: స్థానిక డాక్టర్ లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థుల కమిటీ ప్రెసిడెంట్‌గా కొండపల్లి రాజును ఎన్నుకున్నారు. స్థానిక డాక్టర్ లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థుల సమావేశం శనివారం జరిగింది. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఇళ్ల రవి అధ్యక్షతన జరిగిన సమావేశంలో వైస్ ప్రెసిడెంట్‌గా చాందిని, జనరల్ సెక్రటరీగా సురేష్, ట్రెజరర్‌గా లావణ్య, జాయింట్ సెక్రటరీగా యువరాజ్, మరో ఐదుగురుని ఎగ్జిక్యూటివ్ మెంబర్స్‌గా ఎన్నుకున్నారు.

అన్ని వార్డుల్లో అభివృద్ధి పనులు చేస్తున్నాం

మున్సిపల్ చైర్‌పర్సన్ రామిశెట్టి త్రివేణీదుర్గ

నూజివీడు: అధికార, ప్రతిపక్ష కౌన్సిలర్లనే భేదం లేకుండా పట్టణంలోని అన్ని వార్డుల్లో అభివృద్ధి పనులు చేస్తున్నట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ రామిశెట్టి త్రివేణీదుర్గ అన్నారు. నూజివీడు మున్సిపల్ కౌన్సిల్ సమావేశం చైర్‌పర్సన్ త్రివేణీదుర్గ అధ్యక్షతన శనివారం కౌన్సిల్ సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రహదారుల అభివృద్ధికి, పారిశుధ్య, వీధిలైట్ల నిర్వహణ, మంచినీటి సరఫరాకు అధిక ప్రాధాన్యతనిస్తున్నామన్నారు. పురపాలక సంఘం ఆదాయం పెరగనప్పటికీ అభివృద్ధి పనుల విషయంలో రాజీపడటం లేదన్నారు. తమ నాయకుడైన ఎమ్మెల్యే మేకా ప్రతాప్ అప్పారావుకు



తెలియజేసిన తరువాతే ఏ పనైనా చెపడతామని అందులో తప్పేముందని చైర్‌పర్సన్ ప్రశ్నించారు. టీడీపీ కౌన్సిలర్లకు మాట్లాడటానికి ఏ విధమైన సబ్జెక్టు లేకపోవడంతో అనవసర రాద్ధాంతం చేస్తూ సమావేశాల్లో సమయాన్ని వృథా చేస్తున్నారన్నారు. సమావేశంలో వైస్ చైర్మన్లు పగడాల సత్యనారాయణ, కొమ్ము వెంకటేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ సయ్యద్ అబ్దుల్ రషీద్, డీఈ దాస్యం లక్ష్మీనారాయణ, కోఆప్షన్ సభ్యులు రామిశెట్టి మురళీకృష్ణ, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

పేదల సంజీవని వైఎస్సార్ ఆరోగ్యశ్రీ

ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్

తోలుకోడు(మైలవరం): పేదల సంజీవని డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్య శ్రీ పథకం అని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ తెలిపారు. మైలవరం మండలం తోలుకోడు గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష మెడికల్ క్యాంప్‌ను శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైఎస్సార్ ఆరోగ్య శ్రీ పథకం ద్వారా పేదలకు 3,256 రకాల వ్యాధులకు ఉచితంగా వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. పేదల సంక్షేమం కోసం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. మ్యానిఫెస్టోలో ఇచ్చినవి, ఇవ్వని పథకాలు కూడా ప్రవేశ పెట్టి అమలు చేస్తున్నారన్నారు. ప్రైవేట్ ఆస్పత్రుల్లో ఆరోగ్య శ్రీ లిస్టులో ఉన్న వ్యాధులకు కూడా ఆరోగ్యశ్రీ వర్తించదని చెబితే వెంటనే వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు తెలియజేయాలన్నారు. ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంటేషన్‌కు తప్పించి దాదాపు అన్ని వ్యాధులకు వైఎస్సార్ ఆరోగ్యశ్రీలో ఉచితంగా చికిత్సలు చేస్తారన్నారు. ఆరోగ్య శ్రీ ఆసరా ద్వారా గరిష్టంగా రూ.5వేలు కూడా ఇస్తారని తెలిపారు. జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ద్వారా గ్రామాల్లో ప్రతి ఇంటినీ, కుటుంబాన్నీ జల్లెడ పట్టి గడప వద్దనే క్షేత్ర స్థాయిలో వారి ఆరోగ్య సమస్యలను తెలుసుకుని, రూపాయి ఖర్చు లేకుండా నాణ్యమైన ఉచిత వైద్యం అందించడమే ఈ పథకం ప్రధాన లక్ష్యం అని పేర్కొన్నారు.



తోలుకోడులో 'జగనన్న ఆరోగ్య సురక్ష'ను ప్రారంభించిన ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్

ఘనంగా గణనాథుడి నిమజ్జనం

విస్సన్నపేట: స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం వెనుక ఏర్పాటు చేసిన వినాయకుని విగ్రహాన్ని శనివారం ఊరేగింపు నిర్వహించి నిమజ్జనం చేశారు. నందెటివారి వీధిలో ఏర్పాటుచేసిన వినాయ కుని విగ్రహాన్ని కూడా నిమజ్జనం నిర్వహించారు.



లడ్డూ ప్రసాదాన్ని కైవసం చేసుకున్న అనిల్ దంపతులు

రూ.45వేలు పలికిన లడ్డూ

మండలంలోని పుట్రేల గ్రామంలో తిరువూరు రోడ్డులో మెయిన్ రావిచెట్టు సెంటర్లో ఏర్పాటు చేసిన మహాగణపతి విగ్రహం వద్ద లడ్డూ ప్రసాదానికి వేలం పాట నిర్వహించారు. గ్రామానికి చెందిన చట్టు అనిల్ దంపతులు రూ. 45,200కు లడ్డూను కైవసం చేసుకున్నారు. యాపిల్ ప్రసాదానికి నిర్వహించిన వేలంలో రాయల శివరోహిత్ కుటుంబ సభ్యులు రూ. 21,500కు కైవసం చేసుకున్నారు. అనంతరం వినాయక నిమజ్జనోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.



చాట్రాయిలో రంగులు చల్లుకుంటున్న యువకులు

చాట్రాయిలో..

చాట్రాయి: మండలంలోని పలు గ్రామాల్లో శనివారం వినాయక నిమజ్జనాలు నిర్వహించారు. ఈ సందర్భంగా చాట్రాయిలో పాత రైస్ మిల్లు వద్ద ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం నిమజ్జనం సందర్భంగా రెండు వేల మందికి అన్నదానం నిర్వహించారు. మధ్యాహ్నం యువకులు రంగులు చిమ్ముకుంటూ తీన్‌మార్ డప్పు వాయిద్యాలతో నృత్యాలు చేస్తూ జై జై గణేశా అంటూ గ్రామంలో స్వామి విగ్రహాన్ని ఊరేగించి చెరువులో నిమజ్జనం చేశారు.

అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి ఆపన్న హస్తం

వేల్పుచర్ల(ముసునూరు): ఇటీవల అగ్నిప్రమాదంలో సర్వస్వం కోల్పోయిన గడ్డం తిరుపతిరావు కుటుంబ సభ్యులను గ్రామ ఉద్యోగి, అతని సోదరులు ఆదుకున్నారు. ప్రమాదం విషయాన్ని తెలుసుకున్న గ్రామానికి చెందిన, తూర్పుగోదావరి జిల్లా ఏటిపాక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ హెచ్ఓడీ కోన బాబూరావు కుటుంబ సభ్యులు, వేర్వేరు ప్రదేశాల్లో ఉద్యోగాలు చేస్తున్న ఆయన సోదరులు పూర్ణచంద్రరావు, చైతన్యకిరణ్ రూ.8 వేల సాయంతోపాటు, దుప్పట్లు, వస్త్రాలు, 26 కేజీల బియ్యం, నిత్యావసర సరుకులు శనివారం అందజేశారు.

స్త్రీనిధి రుణాలను క్రమం తప్పకుండా చెల్లించాలి

నూజివీడు(ఆగిరిపల్లి): స్వయం సహాయక సంఘాలు తాము తీసుకున్న లింకేజీ రుణాలు, స్త్రీనిధి రుణాలను క్రమం తప్పకుండా చెల్లించాలని స్త్రీనిధి జిల్లా ఏజీఎం శశికుమార్ పేర్కొన్నారు. మండల మహిళా సమాఖ్య సమావేశాన్ని శనివారం ఆగిరిపల్లిలోని వైఎస్సార్ క్రాంతిపథం కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్టోబర్ నుంచి స్త్రీనిధి రుణాలను పేటీఎం, గూగుల్ పే, ఫోన్ పే తదితర యాప్‌ల ద్వారా చెల్లించే సదుపాయాన్ని కల్పిస్తున్నామన్నారు.

గోవులను తరలిస్తున్న వాహనం అడ్డగింపు

నూజివీడు: గోవులను కబేళాకు తరలిస్తున్న వాహనాన్ని శనివారం నూజివీడు వాసులు అడ్డుకున్నారు. విజయనగరం జిల్లా గజపతినగరం సమీపం నుంచి హైదరాబాద్‌కు రెండు లారీల్లో తరలిస్తున్న సుమారు 120 గోవులను స్థానికులు గమనించి, వాహనాన్ని ఆపి పోలీసులకు అప్పగించారు. ఇదే సమయంలో అక్కడకు చేరుకున్న ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు గోవులను గోశాలకు తరలించాలని నూజివీడు టౌన్ సీఐ ఎంవీవీఎస్‌మూర్తికి తెలిపారు. మున్సిపల్ వైస్ చైర్మన్ పగడాల సత్యనారాయణ, కోఆప్షన్ సభ్యుడు రామిశెట్టి మురళీకృష్ణ, కౌన్సిలర్ కందుల సత్యనారాయణ రెండు లారీలను పట్టణ పోలీస్‌స్టేషన్ వద్దకు తీసుకెళ్లి పోలీసులకు అప్పగించారు. వైస్ చైర్మన్ సత్యనారాయణ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

నేడు అభినందన సభ

నూజివీడు: వైఎస్సార్ వాహన మిత్ర లబ్ధిదారులతో ఆదివారం మధ్యాహ్నం మూడు గంటలకు పట్టణంలోని హనుమాన్ జంక్షన్ రోడ్డులోని మార్కెట్ యార్డు ఆవరణలో అభినందన సభను నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ వీఏ విజయ్‌కుమార్ శనివారం తెలిపారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే వెంకట ప్రతాప్ అప్పారావు పాల్గొంటారని పేర్కొన్నారు.

వ్యాయామ ఉపాధ్యాయులకు స్కూల్ కాంప్లెక్స్ సమావేశం

నూజివీడు: మండలంలోని యనమదల హైస్కూల్లో శనివారం వ్యాయామోపాధ్యాయులకు స్కూల్ కాంప్లెక్స్ సమావేశాన్ని నిర్వహించారు. నియోజకవర్గంలోని నూజివీడు, ఆగిరిపల్లి, ముసునూరు, చాట్రాయి మండలాల్లోని హైస్కూళ్లలో పనిచేస్తున్న వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. హైస్కూల్ హెచ్ఎం నాగరాజు మాట్లాడుతూ వ్యాయామ ఉపాధ్యాయులకు స్కూల్ కాంప్లెక్స్ నిర్వహించడం వల్ల ఆటలు, క్రీడల్లో వస్తున్న మార్పులు, నిబంధనలు తదితర అంశాలపై చర్చించుకోవడానికి వీలవుతుందన్నారు. నియోజకవర్గ క్రీడా ఇన్‌చార్జి రవీంద్ర పలు అంశాలను వివరించారు. సమావేశంలో వ్యాయామ ఉపాధ్యాయులు నాగేశ్వరరావు, సుగుణరావు, సతీష్, సుకుమార్, రాజేంద్రప్రసాద్, ప్రభాకర్, ఆలీఖాన్, లక్ష్మి, వనజ, ప్రమీల, స్వప్న, ఆరతి, రాజేశ్వరి, ప్రమీల, మల్లేశ్వరి, నాగమణి, భవ్య పాల్గొన్నారు.

ప్రముఖ బిల్డర్ పవన్‌కుమార్‌కు అవార్డు

నూజివీడు: పట్టణానికి చెందిన ప్రముఖ బిల్డర్ బండి పవన్‌కుమార్ బెస్ట్ బిల్డర్ అవార్డును టైమ్స్ బిజినెస్ నుంచి శుక్రవారం రాత్రి విజయవాడలోని నోవాటెల్ హోటల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో అందుకున్నారు. పీవీఆర్ ఇన్‌ఫ్రా ప్రాజెక్టులో భాగంగా బెస్ట్ ప్రాజెక్టు ఇన్ బిల్డర్స్ విభాగంలో ఈ అవార్డును ఏపీ తరుపున గెలుచుకున్నారు. ఈ సందర్భంగా నూజివీడులోని పలువురు బిల్డర్స్, రాష్ట్రంలోని బిల్డర్స్ అసోసియేషన్ ఆయనకు అభినందనలు తెలిపారు.

అవసరానికి అనుగుణంగా విద్యావిధానంలో మార్పులు

యూజీసీ డెప్యూటీ సెక్రటరీ గోపీచంద్



తిరువూరు: మారుతున్న అవసరాలకనుగుణంగా విద్యావ్యవస్థలో సమూల మార్పులు జరుగుతున్నాయని యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్ డెప్యూటీ సెక్రటరీ గోపీచంద్ అన్నారు. స్థానిక శ్రీవాహినీ ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం జాతీయ విద్యావిధానంలో మార్పులపై నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడారు. మానవతా విలువలతో కూడిన విద్యావిధానాన్ని రూపొందించడంలో భాగంగా మార్పులు చేపడుతున్నారని, వ్యక్తి యొక్క పూర్తి మూర్తిమత్వాన్ని మార్చే విధంగా మార్పులు జరుగుతాయన్నారు. విదేశీ విద్యతో పోటీ పడే విధంగా పాఠ్యాంశాల్లో సమగ్ర సంస్కరణలు చేపట్టి విద్యార్థిని అన్ని కోణాల్లో మెరుగుపరచే విధంగా కృషి జరుగుతోందనానరు. కళాశాల కరస్పాండెంటు నాగేశ్వరరావు, ప్రిన్సిపాల్ నాగేంద్రబాబు పాల్గొన్నారు.

పరిసరాలను శుభ్రం చేసుకోవాలి

నూజివీడు: స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా ఈనెల 1న మండలంలోని అన్ని పంచాయతీల్లో ఉదయం 10 నుంచి 11గంటల వరకు గంట సేపు పరిశుభ్రత కోసం శ్రమదానం కార్యక్రమాలను నిర్వహించాలని ఈఓపీఆర్డీ టీ సరస్వతి శనివారం తెలిపారు.